# 22వ భారత్-రష్యా వార్షిక సమిట్ లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి మాస్కో చేరుకున్నారు

జూలై 08, 2024

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు మాస్కో చేరుకున్నారు. చేరుకోగానే, ప్రధానమంత్రికి వియెనుకోవో-II విమానాశ్రయంలో రష్యన్ ఫెడరేషన్ యొక్క మొదటి ఉప ప్రధాన మంత్రి హిస్ ఎక్సలెన్సీ శ్రీ డెనిస్ మంటురోవ్ ఉత్సవ స్వాగతం పలికారు.

2. తన పర్యటన సందర్భంగా, అధ్యక్షుడు హిస్ ఎక్సలెన్సీ శ్రీ వ్లాదిమిర్ పుతిన్ తో కలిసి 22వ భారత్-రష్యా వార్షిక సమిట్ కి ప్రధాని సహ అధ్యక్షత వహిస్తారు. ఆయన మాస్కోలోని భారతీయ సమాజ సభ్యులతో కూడా సంభాషించనున్నారు.

**మాస్కో**
**జూలై 08, 2024**